
# కాకులు


ఎం.వి.ఎస్.ఎస్.ప్రసాద్




'రామనాదంగారు చనిపోయారు' ఊళ్ళో ఎక్కడ విన్నా ఈ మాటే ఆయన ఊరివాళ్ళందరికి చేత నయినంత సహాయం చేసి ఎంతో చేరువయ్యారు కాని ఆ ఊరి ప్రెసిడెంట్ భూషయ్యకి మాత్రం ఆయనందే ఇష్టం ఉండేదికాదు కారణం రామనాదంగారి మంచితనం పరోపకార పః ముణత్వం''??

ఏది ఏమైనా అందరితో పాటు భూషయ్య కూడా భౌతిక కాయాన్ని దర్శించడానికి వచ్చాడు మొసలి కన్నీరు కార్చాడు రామనాదం గారి వంటి ఉత్తముడు మంచివాడు పోవడం ఊరికి తీరని లోటన్నాడు అదంతా కేవలం ప్రజలకోసం ఆమాత్రం కూడా చేయక పోతే నలుగురూ దుమ్మెత్తి పోస్తారని భూషయ్యకు తెలుసు రామనాథం గారిని దైవంగా కొలిచే ఆ ఊరి ప్రజల ప్రవాహానికి అంతు లేకుండా పోయింది

రామనాథం గారి పెద్దకొడుకు నారాయణ టెలిగ్రాం అందుకుని అప్పుడే వచ్చాడు తల్లి జానకమ్మ అతనిని కౌగలించుకుని బావురు మంది రామనాథం గారి చిన్న కొడుకు కుమార్ ఒక మూలగా కూచుని పొర్లుకొస్తున్న దుఃఖాన్ని ఆపు కోవడానికి వ్యర్థ ప్రయత్నం చేస్తున్నాడు కళ్ళమ్మట నీళ్ళు ధారగా కారుతున్నాయి బంధువులు స్నేహితులు ఒక్కొక్కరూ రావడం మొదలు పెట్టారు జరగ వలసిన వన్నీ జరిగాయి రామనాథం గారిది ~ గర మంత విశాల హృదయమైనా ఆయన భౌతిక కాయం మాత్రం గుప్పెడు బూడిదగా మిగిలింది




పోయిన వాళ్ళతో మనమూ పోతామా''? కాస్త ఏదో ఎంగిలిపడుండి లాంటి అతి సామాన్య మైన ఓదార్పు వచనాలు పలకరింపులు సాగాయి

వచ్చిన వాళ్ళలో రామనాథం గారి బావ మరిది రాజశేఖరం కూడా ఉన్నాడు అంతా అయిపోయిన తరువాత తన అక్కని తనతో రమ్మన్నాడు కాని జానకమ్మ ఒప్పుకోలేదు ఎందుకంటే రామనాదం గారు బతికున్న రోజులలో ఆయనంటే రాజశేఖరంకి ఇష్టం ఉండేది కాదు వాళ్ళిద్దరి మధ్య రాక పోకలు పూర్తిగా నిలిచి పోయాయి

ఆ ఇంట్లో మనుషులు ఎవ్వరూ కూడా గత పది పదిహేను సంవత్సరాలలో రామనాదం గారి ఇంటి చాయలకు రాలేదు జానకమ్మ ఆ మాటే తన తమ్ముడితో అంది దెబ్బలాడింది రాజశేఖరం చాలా సర్ది చెప్పాడు సంజాయిషీ ఇచ్చాడు

బావది అంతా మొండితనమే అక్కా తనకి తోచేదికాదు ఒకళ్ళు చెపితే వినేవాడు కాదు కనీసం నువ్వన్నా నే చెప్పేది అర్ధం చేసుకో అన్నాడు రాజశేఖరం

ఒరేయ్! నేను మీ బావగారితో చాలా సంవత్సరాలు కలిసి బతికాను మంచో, చెడో ఆయన పద్ధతులు బాగా అలవాటయి పోయాయి అయినా ఆయన బతికున్న రోజులలో ఒక్కసారి కూడా మేము ఎలా ఉన్నామో చూడని నీకు మామీద ఉన్నట్టుండి

# కాకులు

ఇంత ప్రేమ పుట్టుకొచ్చిందే'''?? తమ్ముడిని నిలదీసింది జానకమ్మ

అదేమిటే అలా అంటావు''?? ఏదో కాస్త మనఃస్పర్ధలు వస్తే మాత్రం మనం ఒకటి కాకుండా పోతామా ఏమిటి'? మీ మరదలూ మేనకోడలూ అస్తమానూ మీ పేర్లే కలవరిస్తూ ఉంటారు అయినా అక్కా మన అన్నదమ్ములలో అక్క చెల్లెళ్ళలో మిగిలిన వాళ్ళం మనిద్దరమే కదా మనం కూడా ఒకొళ్ళకి ఒకళ్ళు కాకుండా ఉంటే ఎలా'??

ఆడవాళ్ళకి పుట్టింటి బంధువులన్నా బాంధవ్యాలన్నా చాలా ఇష్టం వాళ్ళ మనస్సు ఎప్పుడూ పుట్టింటి వైపే లగ్నమై ఉంటుంది అదే వాళ్ళ బలహీనత రాజశేఖరం చాలా తెలివైన వాడు

ఆ బలహీనతే ఉపయోగించు కున్నాడు అక్కా తమ్ముడు చాలా సేపు కష్టసుఖాలు చెప్పుకున్నారు

ఏదో మాటల సందర్భంలో అన్నట్టుగా అవునూ అక్కా కుమార్ బ్యాంక్‌లో ఆఫీసర్‌గా చేస్తున్నాడటగా''?? **చాలా బావుంది**

మా అమ్మాయి రజని వాడికి సరిగ్గా ఈడూ జోడూ అనిపిస్తోంది ఎమంటావు'?? అన్నాడు రాజశేఖరం

నేననేవేముందిరా'? అయినా ఈ కాలపు పిల్లలు మన తరం వాళ్ళలా లేరుకదా వాళ్ళకి చెప్పగలమా''? తన సందేహం వెలిబుచ్చింది జానకమ్మ

మీ పిల్లలూ మా పిల్లలూ ఈ కాలపు పిల్లలు కాదులేవే అయినా కుమార్‌ని నేనడగుతాలే నువ్వు ఊఁ అను చాలు

నాదేముందిరా'? వాడికి నీకూ ఇష్టమైతే మధ్య నా అభ్యంతరం ఎముంటుంది''???

ఆ మాటన్నావు బావుంది

పక్క గదిలో నే కూచున్న కుమార్ వాళ్ళ మాటలన్నీ వింటున్నాడు అతనికి చాలా కోపం వచ్చింది

హుఁ! ఎంత స్వార్థం''?? ఇన్నాళ్ళూ తాము చచ్చామో బతికామో పట్టించుకోని మామయ్యకు ఈ రోజు ఎంత ప్రేమ పుట్టుకొచ్చింది'? తన కూతురుని మేనల్లుడికి కట్టబెడదామనేగా నాన్న గారు ఉన్నంత కాలం తమ గడప కూడా తొక్కని వాడు ఇప్పుడు ఏం మొహం పెట్టుకుని వచ్చాడు! అనుకున్నాడు కుమార్ ఇంక అక్కడ కూచో బుద్ధి కాలేక వడివడిగా బయటికి నడిచాడు కుమార్

మద్యాహ్నం భోజనాలు అయిన తరువాత బాబయ్య తన అన్నయ్యతో ఏదో సీరియస్‌గా మాట్లాడడం గమనించాడు కుమార్ బాబయ్య అసలు ఈ ఇంటి మొహమే చూసే వాడు కాదు ఎన్నోసార్లు ఊళ్ళోకి వచ్చి కూడా తన స్వంత అన్నయ్యని ఒకసారి నోరారా పలకరించి క్షేమ సమా-

దర్జీపని నిజంగా - దర్జాపని ?



మీరూ నేర్వండి వేలాది మందికి నేర్పితిని మాతవముగా నేర్చుకొనువారికీ, నేర్చుకున్నవారికీ ఎంతో ఉపయోగమైన నా పుస్తకాల్తో అనేకులు నేర్చి లాభించిరి ప్రజలు, పత్రికా ప్రశంసలు, ప్రభుత్వామోదన పొందినవి

పూర్తి వివరాలకు వ్రాయండి

**జి. పున్నారావు చౌదరి** (రచయిత)

మోవ్వరు–522312, తెనాలి తాలూకా

పాకెట్ ప్రెస్



పేర్లు చిరునామాలు, ఉత్తరాలు, లేబిల్స్, వగైరాలను దీని సహాయంతో ఇంట్లోనే చక్కగా ముద్రించు కొనవచ్చును సం 7 రు 17-95 సం 8 18-95 సం 9 రు 19-95 స్పెషల్ రు 22-95, అత్యుత్తమమైనది రు 24-95 ఉత్తమ తరగతిలో మిక్కిలి పెద్ద సైజుది రు 28-95, బెస్ట్ రు 32-95

పోస్టేజి రు 10-95

**M/s AMERICAN STORES** (SP 16)

265/12/1/C Gopal lal Thakur Road, CALCUTTA 700036

ఆంధ్రపత్రిక

దినపత్రికలో

* మన సినిమాలు
* వింత యదార్థం

శీర్షికలు

చూస్తున్నారా ?

చారాలు తెలుసుకుని వెళ్ళే సంస్కారం లేనివాడు ఈ బాబయ్య ఎదో లోకానికి వెరచి తన అన్నయ్య కర్మకి వచ్చాడు

కుమార్ వాళ్ళ సంబాషణ నుంచి గ్రహించింది ఏమిటంటే బాబయ్య గారబ్బాయి తన అన్నయ్య పని చేసే కంపెనీలో ఎదో ఇంటర్వ్యూకి వెళు తున్నాడు అన్నయ్యది కంపెనీలో పెద్ద ఉద్యోగం అతను రికమండ్ చేస్తే బాబయ్యగారి అబ్బాయికి ఉద్యోగం తప్పకుండా వస్తుంది! కుమార్ వాళ్ళ బాబయ్య అతని అన్నయ్యను ఎలాగైనా రికమెండు చేయమని అర్థిస్తున్నాడు సరే మీ వాడి వివరాలు ఒక కాగితం మీద రాసియ్యి ట్రై చేస్తా అన్నాడతను

కుమార్‌కి కోపం కట్టలు తెంచుకు ప్రవహించింది ఇక నిగ్రహించుకో లేక పోయాడు అక్కడే ఉంటే కష్టమని ఎంచిందతనికి

ఇంటి బయట ఒక పెద్ద వేప చెట్టు ఉంది దాని కింద కూచుని గంటలు వంటరిగా గడిపేయడం అలవాటు కుమార్‌కి తిన్నగా అక్కడకు వెళ్ళి కూచున్నాడు మనసంతా ఏదో అశాంతిగా చికాకుగా ఉంది చెట్టు మీద ఇంకా చుట్టుపక్కల ఉన్న చెట్ల మీద చాలా కాకులు వాలి ఉన్నాయి కాని వాటిలో ప్రశాంతత లోపించింది అలజడిగా అస్త వ్యస్తంగా అటూ ఇటూ ఎగురుతున్నాయి కావు-కావు మంటూ చెవులు చిల్లుపడేలా అరుస్తున్నాయి

చీ" ఏమిటీ గొడవ"' ఇంట్లో ఆ గోల బయట ఈ గోల అని మన స్సులో విసుక్కున్నాడు కుమార్

హఠాత్తుగా అతని దృష్టి తను కూచున్న ప్రదేశానికి కొంచెం దూరంలో చచ్చి పడిఉన్న కాకి వైపుకు మళ్ళింది బహుశా ఈ కాకులన్నీ అందుకే ఇక్కడ చేరి ఉంటాయి అనుకున్నాడతను ఒక్కసారిగా వాటిగా కోపం ఎగిరిపోయి జాలీ దయా ఒకవిధమైన బాధ చోటు చేసుకున్నాయి అతని మనస్సులో

పాపం" అవన్నీ నిజంగా ఎంత బాధ పడుతున్నాయో!? హుం! మనుషులు ఎంత స్వార్థపరులు ఎదుటి లాభం ఉంటే గాని ఇంకో మనిషికి సాయం చెయ్యరు! కనీసం పలకరించరు తన తండ్రి చనిపోతే ఆ బాధతో తమ మీద సానుభూతితో వచ్చే వారికన్నా మావయ్య మామయ్య బాబయ్యా లాంటి వారేఎక్కువ కాని కాని ఈ కాకులు ఏ స్వార్థం లేకుండా మనఃస్ఫూర్తి గా బరువెక్కిన గుండెలతో తమ బంధువులని ఓదార్చ డానికి వస్తాయి అవి ఎటువంటి లాభం ఆశించకుండా తమ ఆప్తుల దుఃఖం పంచుకుంటాయి అమృతం తాగినా విషంగా మార్చుకుని నిలువెల్లా విషం కక్కే మనుషుల కన్నా ప్రపంచంలో ఉన్న కుళ్ళుని చీదరని శుభ్రం చేసే కాకులు చాలా గొప్పవి కాకిగోల లోకులు కాకులు అనేవి అర్థం లేని మాటలు మనుషులు కాకులంతటి ఉత్తమ జీవులు కాలేరు కాకులు కాకులే అనుకున్నాడు కుమార్ ఇంతలో అతని మెదడులో తళుక్కున ఒక విషయం మెరిసింది

తమ పక్కింటి శాస్త్రి గారూ తన చిన్నప్పటి నుంచీ అన్నింటికి సహాయపడుతున్నారు మంచి చెడూ అన్నీ పంచుకుంటున్నారు నాన్న గారు పోయినప్పుడు కర్మకాండంతా దగ్గరుండి జరిపించారు ఆయన భార్య కూడా కష్టకాలంలో తన తల్లికి ఎంతో ఓదార్పుగా సహాయంగా ఉన్నారు కాని ఇది కావాలని గానీ ఈ సహాయం చెయ్యండని గాని ఎప్పుడూ అడగలేదు

కుమార్ ఒక నిర్ణయానికి వచ్చాడు తను శాస్త్రిగారమ్మాయిని పెళ్ళి చేసుకుంటున్నాడు రెంతవది అన్నయ్యకి చెప్పి వాళ్ళబ్బాయికి ఉద్యోగం వేయిస్తున్నాడు

కొంచెం తేలిక పడ్డ హృదయంతో ఆ సంగతిని తల్లి జానకమ్మకి చెప్పడానికి బయలు దేరాడు కుమార్

□


భారతి

సాహిత్య మాసపత్రిక

తెనుగువారి
సంస్కృతికి
ప్రతిబింబం

విడి పత్రిక : రూ. 4/-